01ATP13F_01ATP13F.qxd 13-03-2026 PM 10:50 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 14 మార్చి 2026 పేజీలు : 04

జల్ జీవన్ నిధులకింద రాయదుర్గంకు 390 కోట్లు మంజూరు

ప్రజల కలను సాకారం చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం మార్చి 13 ప్రభాతవా ర్త

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు..!! ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సంకల్పంతో రాయదుర్గం నియోజకవర్గ ప్రజల దాహార్తి తీర్చేందుకు రూ.390కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులు మంజూరు కావడం నిజంగానే ఈ ప్రాంత వాసులకు శుభవార్త. శుద్ధమయిన జలం అందించేందుకు సంబంధిత నిధుల విడుదలకు ఇవాళ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నేమకల్లు పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులకు ఇచ్చిన హామీ మేరకు నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ ప్రాంత వాసులపై ఉన్న ప్రత్యేక అభిమానం, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులపై ఉన్న విశ్వాసంతో సుదీర్ఘ కాలంగా అపరిష్క ృతంగా ఉన్న తాగునీటి సమస్యకు తెరపడింది. రాబోయే 30 సంవత్సరాల పాటు ఎలాంటి కొరత లేకుండా నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వెనుకబడ్డ రాయదుర్గం తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గట్టి హామీ ఇచ్చారు. 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిసారి చంద్రబాబు నేమకల్లును సందర్శించారు. ఆ సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలను సీఎంకు విన్నవించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత జటిలమైన సమస్యల్లో తాగునీటి తీవ్రత గురించి వివరించారు. ఈ సమస్యకు అవసరమైన నిధులు కేటాయించి ఓ శాశ్వత పరిష్కారం

చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పై ఉన్న ప్రత్యేక అభిమానంతో సీఎం గట్టి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర రాజధానికి వెళ్లి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో తాగునీటి సమస్య అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జల్ జీవన్ పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. స్థానిక ఇంజనీర్లతో ఈ విషయం గురించి ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. ప్రత్యేక శ్రద్ధతో అందుకు అవసరమైన ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయించి ప్రభుత్వానికి నివేదించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఎమ్మెల్యే నిరంతర కృషి, పట్టుదలతో రూ.390 కోట్ల భారీ ప్రాజెక్టుకు ఆమోదముద్ర లభించింది. పీఏబీఆర్ జలాశయం నుంచి అవసరమైన నీటిని రాయదుర్గం నియోజకవర్గానికి తరలించడానికి ఈ పథకం నిర్దేశింపబడింది. అవసరమైన ప్రాంతాల్లో ఫిల్టర్ పాయింట్లు, పంప్ హౌస్ లు, రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులు, ప్రధాన, సరఫరా పైప్ లైన్, సిబ్బంది క్వార్టర్స్, ఇతరత్రా అన్ని ఏర్పాట్లను ఇందులో చేయనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామాల పరిధిలోని 55,726 కుటుంబాలకు మంచినీటిని సరఫరా చేయనున్నారు. ప్రతి ఇంటికి ప్రత్యేక కొళాయి ద్వారా రోజుకు ఒక్కో వ్యక్తికి 55 లీటర్లు ప్రకారం సరఫరా చేసేలా అంచనాలు సిద్ధం చేశారు. ప్రస్తుత లెక్కల ప్రకారం నియోజకవర్గ పరిధిలో 2,57,850 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. 2058 నాటికి ఈ సంఖ్య 4,68,207కు పెరగవచ్చని ఓ అంచనా. రాబోయే మూడు దశాబ్దాల వరకు నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తాగునీటి సమస్య ఎదురు కాకూడదన్న లక్ష్యంతో రోజుకు 25.75 మిలియన్ లీటర్ల నీటిని అందించే విధంగా పనులు చేపట్టనున్నారు. రూ.390 కోట్ల అతి భారీ వ్యయంతో చేపట్టబోయే ఈ పథకాన్ని రాయదుర్గం నియోజకవర్గానికి వర్తింప చేయడం పట్ల ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ కింద రాయదుర్గాన్ని ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఇందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వెనుకబడ్డ ప్రాంత అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ప్రత్యేక అభిమానం, ఇక్కడ ప్రజలపై ఉన్న ఆప్యాయత తెలియజేస్తుందన్నారు. ఈ పథకం నిజంగా తమ ప్రాంతానికి ఓ వరమన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆయన సంకల్పానికి అనుగుణంగా సకాలంలో పనులు పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. వాటి ఫలితాలు ప్రజలకు త్వరితగతిన అందే విధంగా శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ భరోసా ఇచ్చారు. కేవలం మాటలు చెప్పి కాలక్షేపం చేయడం అన్నది తమ ఎమ్మెల్యే పని కాదని, సంకల్పంతో పనిచేసి ప్రజల దాహార్తిని తీర్చడమే తన లక్ష్యమని కాలవ శ్రీనివాసులు నిరూపించారని నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్ యార్డులో చింతపండు రైతులకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం

- అన్ని వసతులతో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తాం - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులో చింతపండు క్రయవిక్రయా లను పరిశీలిస్తున్న దృశ్యం , గ్రామీణ రైతుల కూరగాయల విక్రయాలను పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మార్చి 13 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డులో చింతపండు రైతులకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. అలాగే రైతులు పండించే కూరగాయలు, ఆకుకూరల విక్రయానికి అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం కళ్యాణదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, పాలకవర్గ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేసురేంద్రబాబు పర్యటించారు. పట్టణంలో సంత రోజు సందర్భంగా మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న చింతపండు వేలాలను పరిశీలించారు. నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి రైతులు తయారు చేసిన చింతపండును విక్రయాల కోసం మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చింతపండు వ్యాపారులు వివిధ ప్రాంతాల నుంచి కొనుగోలుదారులను ఆహ్వానించి వేలం పాటల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటు న్నారని వివరించారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో నాణ్యమైన చింతపండు ఉత్పత్తి కావడంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు కూడా కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. చింతపండు రైతులు, వ్యాపారులతో ఎమ్మెల్యే మాట్లాడి క్రయవిక్రయాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారంలో ఎదురవుతున్న సమస్యలను కూడా తెలుసుకున్నారు. రైతులు తయారు చేసిన చింతపండును రంగు మారకుండా, మంచి ధర వచ్చేవరకు నిల్వ ఉంచేందుకు కోల్డ్ స్టోరేజ్ అవసరమని రైతులు, వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇప్పటికే మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి సంబంధించిన ఫైలు ప్రభుత్వ పరిశీలనలో ఉందని, వచ్చే సీజన్ నాటికి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులు పండిస్తున్న నాణ్యమైన చింతపండుకు సరైన గిట్టుబాటు ధర వచ్చేలా ప్రభుత్వం తరఫున తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంత రం మార్కెట్ యార్డు ఆవరణలో నేలపైనే కూరగాయలు, ఆకుకూరలను విక్రయిస్తు న్న రైతులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు విక్రయానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు రైతులు కూరగాయలు, ఆకుకూరలు విక్రయించేందుకు అన్ని సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళ్యాణదుర్గం పట్టణ ప్రజలకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు పాలకవర్గ సభ్యులు, అధికారులు, చింతపండు వ్యాపారులు, రైతులు, కూరగాయల రైతులు మరియు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేకుండా

రైతు సాగు చేసే రోజులు రావాలి

అన్నదాత సుఖీభవ 3వ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఓ.ఆనంద్.అన్నదాత సుఖీభవ 3వ విడుత కింత రైతుల ఖాతాల్లో రూ.6వేల జమ

అనంతపురం రూరల్, మార్చి 13 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో ముఖ్యమంత్రి అయ్యా కనే.. కరవు నేలపై నీరు పారిందని ఆ రోజులు ఎప్పటికీ మర్చిపోలేమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పీ.ఎం.ఎం.ఎస్.వై పథకం ద్వారా 40శాతం సబ్సిడీతో చేపపిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలమూరు చెరువు వద్ద ఎమ్మెల్యే సునీతో పాటు రైతులు, మత్స్యకారులు, టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 32వేలు చేప పిల్లలను వదిలారు. అలాగే రాప్తాడు చెరువులోకి 9వేల 200లు, మదిగుబ్బ చెరువులోకి 7వేల 900, తోపుదుర్తి చిన్న చెరువులోకి 4వేల 600, తోపుదుర్తి పెద్ద చెరువు లోకి 11వేల 800 మొత్తం 65వేల 500 చేపపిల్లలను ఆయా గ్రామాల సాగునీటి చెరువులలోకి వదిలారు. ఆ తర్వాత అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీలో భాగంగా అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామం లోని రైతు సూర్యనారాయణ పొలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్యే సునీత రైతులతో సమావేశమయ్యారు. అరటి, మొక్కజొన్న, చీని పంటలను పరిశీలించి రైతులతో పంటల స్థితిగతులను తెలుసుకున్నారు. వివిధ పంటలో సాగు, ఉత్పత్తి, దిగుబడి, మార్కెటింగ్ లో ఉన్న సమస్యల్ని చర్చించారు. రైతులు ఒక యూనిటీగా ఏర్పడి పంటల ఉత్పత్తి పంటల మార్కెటింగ్ పై దృష్టి సారించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అనంత రం అన్నదాత సుఖీభవకి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 3వ విడుత 6వేలతో కలిపి మొత్తం 20వేల రూపాయలు అందజేశామన్నారు. గత వైసిపి ప్రభు త్వం 20వేలు, 30వేలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారన్నారు. కనీసం రూ.13,500 కూడా రైతులందరికి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అకౌంట్లో డబ్బు జమ చేశారని.. ఈరోజు ప్రతి రైతు కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. ఒకప్పుడు నీరు లేక అల్లాడిన ఈ ప్రాంతంలో చెరువులను నింపుకొని చేప పిల్లలు వదిలేవరకు వచ్చామన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా నీరు తీసుకురావడం వలన సాధ్యమైందన్నారు.

రైతులకు మెగాచెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం.

ప్రస్తుతం పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా చెరువులకు నీరు అందిస్తున్నారని అయితే నిర్దేశిత చెరువులకు నీరు అందాలంటే మరొక టీఎంసీ అదనంగా నీరు విడుదల చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా నీరు అందక చాలా ప్రాంతాల్లో గొడవలు జరిగాయన్నారు. కాలువ గట్ల మీద రాత్రి వేళల్లో పహారా కాయాల్సిన పరిస్థితి కూడా ఉండేదన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు హంద్రీనీవా కాలువను పీఏబీఆర్ కుడికాలువను అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఒప్పుకున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. కేవలం నాలుగున్నర కోట్ల రూపాయలు విడుదల చేస్తేఅదిసాధ్య మవుతుందని.. జిల్లా కలెక్టర్ కూడా ఈ విషయంలో చొరవ చూపుతు న్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారం అవుతుందన్నారు. రైతులంతా ఒకే రకం పంటలు వేసి ఎక్కడ నష్టపోవద్దని మరోసారి పరిటాల సునీత సూచించారు. తాను కూడా తన వ్యవసాయ క్షేత్రంలో పంటలు సాగు చేయాల నుకున్నప్పుడు చాలామంది రైతులను, నిపుణులను సంప్రదించి పంటలను మారుస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రైతుల విషయంలో చేసిన సలహాలు చాలా విలువైనవని త్వరలోనే ఆయనతో ఒక సమావేశం నిర్వహి ంచి రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. రాప్తాడు నియోజకవర్గం ప్రాంతానికి నీరు ఇస్తే రైతులు బంగారు పంటలు పండిస్తారని అన్నారు. నీరు మార్కెటింగ్ సౌకర్యం ఉంటే రైతులకు ఎలాంటి సబ్సిడీలు అవసరం ఉండదని అలాంటి రోజులు మనం చూడాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రవి, వెంకట్ కుమార్, రైతు సంఘం నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

అన్నదాత సుఖీభవ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్



సమావేశంలో మాట్లాడుతున్న జెసి మోర్య భరద్వాజ్ , మెగా చెక్కు విడుదల చేస్తున్న జెసి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు

శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతుల ఖాతాల్లోకి వేసిన మొత్తాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారంజిల్లాలోని ఆరు నియోజక వర్గాల పరిధిలోని పెనుగొండ, అమరాపురం, బత్తలపల్లి, లేపాక్షి,బుక్కపట్నం,నల్లచెరువు కేంద్రాల్లో స్థానిక శాసనసభ్యులు, అధికారులు, పెద్ద ఎత్తుననిర్వహించారు. జిల్లాలోమొత్తం 2,65,040 మంది రైతులకు సంబంధించి 155.27 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందనీ జెసి తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఈ నిధులను సాగు ఖర్చులకు వినియోగించుకోవాలని, ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ సాగు వ్యయాన్ని తగ్గించుకో వాలనిసూచించారు. ప్రభుత్వానికి రైతు సంక్షేమ మే ప్రథమ కర్తవ్యమని, శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఉత్తమ దిగుబడులు సాధించాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగావ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, వాటి లభ్యత, సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు.ఆధునిక వద్ధతులు పాటిస్తున్న రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు,ఇతరప్రజాప్రతినిధులుఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నో రకాలుగా రైతాంగానికి మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వం

- వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ కల్పించిన ప్రభుత్వం

- వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం రైతులకు అందని సేవలు వ్యవసాయ అధికారులు పనితీరులు మార్పు రావాలి రైతుల సమస్యలను పరిష్కరించాలి.



అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ , ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలుకుతున్న సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, చెట్లు ను నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

నల్ల చెరువు మార్చి 13 ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని అన్నదాత సుఖీభవ లైవ్ కార్యక్రమానికి వ్యవసాయ అధికారులు ఏర్పాటుచేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు తొలిత కే పూలకుంట గ్రామానికి చెందిన రైతు కిష్టప్ప సాగు చేసిన వేరుశనపంటను ఎమ్మెల్యే పరిశీలించారు అనంతరం అన్నదాతలకు ఏర్పాటుచేసిన స్థానిక గీతా మందిరం నందు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని . అన్నదాతలకు మూడవ విడత సుఖీభవ నిధులు ను ప్రభుత్వం బటన్ వేశారని లైవ్ లోద్వారా ప్రజలకి రైతులకి ఏర్పాటు చేశారని రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు పనిచేయాలని సూచించారు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న యూరియాను వ్యవసాయ కేంద్రానికి నిలువ ఉంచాలని. ప్రతి వారంలో రెండు రోజులు అధికారులు నాయకులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని వ్యవసాయ అధికారులు ప్రజలకు సేవలు అందించే పనిలో మానేశారని రైతులకు యూరియా తక్కువ వస్తే పై అధికారులకు అడిగి ఎక్కువ వచ్చేలా చేస్తామని తెలిపారు రైతులకు అండదండగా ఉండాలని వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారులకు సమిష్టిగా పనిచేయాలని పని చేసే తీరులో మార్పు రావాలని సూచించారు రైతుల సమస్యలను పరిష్కరించడానికి తెదేపా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలియజేశారు అదేవిధంగా తలమండ్లవాండ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జొన్నహర్షవర్ధన్ నాయుడు, దేవి రెడ్డి పల్లి గ్రామం నుండి యాతంబాయి వద్దకు సిసి రోడ్డు వేయడంతో సీసీ రోడ్లను శిలాఫలకం ద్వారా ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా ఉప్పార్లపల్లి గ్రామంలో ముస్లింలు రంజాన్ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఒక్కపొద్దులు కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వివిఎస్ శర్మ, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి. తాసిల్దార్ రవి నాయక్, డిప్యూటీ ఎంపీడి వో బాబురావు. ఏవో లక్ష్మీ ప్రియ, మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్ బాబు , మాజీ మండల కన్వీనర్ దాదం శివారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి ఉపాధ్యక్షులుగా జక్కా లక్ష్మీనారాయణ. సర్పంచ్ పంచరత్నమ్మ, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, మాజీ ఎంపీపీ మాబు సాబ్, అస్వత నాయుడు, మాజీ జడ్పిటిసి నాగభూషణ నాయుడు. బషీర్ హమద్, కూటమి నాయకులు ఇంతియాజ్ అహ్మద్ ,శంకర. ఎద్దుల అందినప్ప, సర్పంచ్ పంచరత్నమ్మ, యువ నాయకులు గుత్తా ప్రసాద్ నాయుడు, కరుణాకర్ నాయుడు, కిరణ్ నాయుడు బేకరీ నాగరాజు, తాటిచెర్ల బావా జీ. డివి వేణు నాగభూషణ యాదవ్. ఆంజనేయులు దాస్ ,నాగిరెడ్డి ఆంజనేయులు యాదవ్,

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

సమస్యల పరిష్కారంలో ప్రథమ స్థానంలో రాయదుర్గం

ప్రభుత్వ యంత్రాంగాన్ని అభినందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం మార్చి 13 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో రాయదుర్గం నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. రాయదుర్గం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గ ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను అధికారులు అత్యంత బాధ్యతగా తీసుకొని పరిష్కరిస్తూ వస్తున్నారన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 690 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. అందులో 553 సమస్యలను పరిష్కరించామన్నారు. తమకు అందుతున్న ప్రతి ఫిర్యాదుదారుడికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపించడం జరుగుతుందన్నారు. నిధులతో సంబంధంలేని సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నిబంధనలకు అనుకూలంగా ఉన్న వాటిని కింది స్థాయిలో పరిశీలించి నిర్ధారించిన తర్వాత పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో అర్హత ఉన్న వారిని నిర్ధారించి ప్రాధాన్యత క్రమంలో వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఆ విధంగా సమస్యల పరిష్కారంలో అనంతపురం జిల్లాలో రాయదుర్గం నియోజకవర్గం అత్యుత్తమ నియోజకవర్గంగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రాయదుర్గం విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందిస్తుండటం వల్లే ఈ స్థానం లభించిందన్నారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని బాధ్యతతో చేపట్టిన అధికార యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో రాబోయే ఫిర్యాదులను కూడా అంతే బాధ్యతగా పరిష్కరిస్తూ తొలి స్థానాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

ప్రజలనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

02ATP27_02ATP27.qxd 13-03-2026 PM 10:28 Page 1

సరస్వతి విద్యా మందిరంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 13, ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి భాను

కళ్యాణదుర్గం పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం కేంద్రంగా "న్యాయ విజ్ఞాన సదస్సు ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా స్థానిక న్యాయమూర్తి భాను పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా మందిరాలలో విలువలతో కూడిన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగడానికి న్యాయ విజ్ఞానం ఎంతో తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచి చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని, సమస్యలు పరిష్కారానికి న్యాయ సలహాలు తీసుకోవాలని కుషించారు. అసూయ ద్వేషం ద్వారా మనిషి పతనం అవుతాడని వాటిని దగ్గరకు రానివ్వకూడదని, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. పరిసరాలవరి శుభ్రత విద్యార్థులు అలవాటు చేసుకోవాలని, పెద్దలపట్ల గౌరవం కలిగి ఉండాలని, పౌరువిధులు పాటించాలని తెలిపారు. సహకార గుణం మన స్వభావం కావాలనిఅన్నారు. ఈ కార్యక్రమములో ప్రధానాచార్యులు కరణం తిరుమల రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థ సారథి చౌదరి, సీనియర్ న్యాయవాదులు బి.కె. నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ జాతి దూడల ప్రదర్శన

రాయదుర్గం మార్చి 13 ప్రభాతవార్త

దూడల ప్రదర్శనను మండల పశువైద్యులు

రాష్ట్రీయ గోకుల్ మిషన్ జిల్లా పశుగణన అభివృద్ధి అసోసియేషన్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాయదుర్గం మండలం డి కొండాపురం గ్రామంలో ఉత్తమ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ రైతులు పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఉత్తమజాతి దూడలను ప్రదర్శించారు. ఈ పోటీలో రైతు కె మురిడప్ప ఆవుకు గిర్ జాతి దూడ మొదటి బహుమతిని, రెండవ బహుమతిని సంకర జాతి దూడ, మూడవ బహుమతిని మ్మూర్రజాతి దూడ సాధించాయి, నాల్గవ బహుమతి జెర్సీ దూడకు, ఐదవబహుమతి హెచ్ ఎఫ్ దూడకు లభించిందిఈ సందర్భంగా డాక్టర్ జి. వెంకటేష్ మేలుజాతి దూడల పెంపకం కోసం రైతులు తీసుకోవాల్సి న ముఖ్యమైన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం, ఆరోగ్య సంరక్షణ ఆధునికపద్ధతుల గురించి రైతులకువివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే నాగలింగేశ్వరరెడ్డి రైతులకు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఏ శిరీష, డాక్టర్ డి సూర్యనారాయణ రెడ్డి, అంబులెన్స్ డాక్టర్ హేమలత మరియు మండల పశువైద్య సహాయక సిబ్బంది గోపాలమిత్రాలు ముఖ్యపాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ రామ్మూర్తి గారు పాల్గొని బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. దాదాపు 48 మంది రైతులు పాల్గొన్నారు. పాల్గొన్న రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడంతో పాటు మొదటి, రెండవ మరియు మూడవ, నాల్గవ మరియు ఐదవ బహుమతులను ప్రదానం చేశారు. అదేవిధంగా దూడల ఆరోగ్య సంరక్షణ కోసం డివార్మింగ్ మందులు, లవణ మిశ్రమాలు మరియు లివర్ టానిక్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మేలుజాతి పశుసంవర్ధకంపై అవగాహన పెంపొందించడంతో పాటు పశుసంపద అభివృద్ధికి దోహదపడింది.

ప్రతి విద్యార్థినిలు నా చెల్లెలితో సమానం

కనేకల్లు మార్చ్ 13 ప్రభాతవార్త

విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందిస్తున్న ఓ అన్న

చెల్లి పరీక్ష కోసం అన్న పరీక్ష సామాగ్రి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించారు మానవత్వానికి నిదర్శనంగా నిలిచే ఈ సంఘటన కనేకల్ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. తన చెల్లెలి జ్ఞాపకార్థం అన్న నితీష్ శుక్రవారం బాలికలకు అవసరమైన పరీక్షా సామగ్రిని ఉచితంగా అందజేశారు. కనేకల్ పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులకు పరీక్ష అట్టాలు (ప్యాడ్లు) మరియు పెన్నులను పంపిణీ చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం చేస్తున్నట్లు అన్న నితీష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు నితీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన చెల్లెలి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని పలువురు అభినందించారు. కార్యక్రమంలో నితీష్ స్నేహితులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

కంబదూరు, మార్చి 13 ప్రభాతవార్త

సామాజిక తనిఖీ నిరహిస్తున్న అధికారులు

కంబదూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో చేపట్టిన 1330 పనులకు సంబంధించి 18 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్రామా పిడి సలీం భాష ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. 2024 25 సంవత్సరం వరకు మండలంలోని 12 పంచాయతీలు 42 గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై డి ఆర్పీలు క్షేత్రస్థాయిలో పరిశీలించిన నివేదికను ఉన్నతాధికారులకు చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.13,3,716,114 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు వేతనాలుగా రూ 82,680,676 కోట్లు, రూ.510,354,438 లక్షల సామాగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మాస్టర్ లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడాలు , మస్టర్లలో కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాల చెల్లింపులు, మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తేడాలు ఉండడంతో 42 గ్రామాలకు గాను రూ.1,85,574 రికవరీకి అధికారులు ఆదేశించారు. మిగిలిన మొత్తాన్ని జరిమానా విధించి ,రికార్డులను సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిఓ శ్రీనివాసులు, ఎంపీడీవో సూర్యనారాయణ ఏపిఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి ఆచూకీ తెలిస్తే వివరాలు తెలపండి

మృతి చెందిన మహిళ

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి సమీపంలో రైల్వే బ్రిడ్జి కింద మృతి చెందిన గుర్తు తెలియని మహిళ వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సిఐ రామారావు కోరారు. మృతురాలు 5 అడుగుల ఎత్తు నలుపు రంగులో ఉంటుందన్నారు. కుడి చేతి పైన కృత్తిక అన్న పచ్చబొట్టు, పంజాబీ రంగు డ్రెస్సు, మెడలో ఏడు వెండి లక్ష్మీ బిల్లలు గల పూసల దండ ధరించి ఉందన్నారు. పోచక పూసల జపమాల సైతం ఉందన్నారు. ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్లు సిఐ 9346010582, ఎస్ఐ 9346917082కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ చెక్కును ప్రారంభించిన ఎమ్మెల్యే

గుమ్మఘట్ట మార్చి 13 ప్రభాత వార్త

రైతులు కు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ మెగా చెక్కును అందజేస్తున్న కాలవ

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం మని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల విడుదల లో భాగంగా మండల కేంద్రం లోని 75 వీరాపురంలో శుక్రవారం మెగా చెక్కును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సుమారుగా 8655 మంది రైతులు ఉండగా 17.06 కోట్ల రూపాయలు మండలానికి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగినదని అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదలుకొని రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో విధాలుగా తోడ్పాటునిస్తున్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ,వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర మండల కన్వీనర్ కాలువ సన్నన్న, టిడిపి నాయకులు గిరిమల్లప్ప, సర్పంచ్ నాగరాజు, కెపి దొడ్డి నాగరాజు,బేలోడు సంజీవ, రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగాజనహిత మహిళ కోపరేటివ్ సొసైటీ ప్రారంభోత్సవం

కనేకల్ మార్చి 13 ప్రభాతవార్త:

మండలంలో జనహిత మహిళ కోపరేటివ్ సొసైటీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కనేకల్ పట్టణంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఆర్డీ కృష్ణవేణి మరియు ఆర్డిటి సంస్థ సిబ్బంది ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనహిత మహిళ కోపరేటివ్ సొసైటీకి సంబంధించి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ (బి ఓ డి ఎస్) సభ్యులు మరియు మేనేజర్ కోఆర్డినేటర్లుగా ఎంపికైన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అతిథులు అందజేశారు. కనేకల్ మండల పరిధిలోని పలు గ్రామాల నుండి సుమారు 1500 మంది మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విశాల ఫెర్రర్ మాట్లాడుతూ, ఆర్డిటి సంస్థ స్థాపకులు ప్రారంభించిన సేవా కార్యక్రమాల ఆశయాలు తప్పకుండా సాకారం అవుతాయని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ఏర్పాటైన జనహిత మహిళ కోపరేటివ్ సొసైటీ ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడటమే కాకుండా సమాజంలో గౌరవప్రదమైన స్థానాలను సంపాదించాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం కనేకల్ మండలంలోని సంజయ్ నగర్‌లో ఉన్న ఆర్డిటి సంఘం భవనంలో జనహిత మహిళ సొసైటీ కార్యాలయ గది నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత విస్తరించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ ప్రతినిధులు, సంఘ సభ్యులు, వివిధ గ్రామాల మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

19వ సామాజిక తనిఖీలో 92 వేలు రికవరీ

బ్రహ్మసముద్రం మార్చి 13 ప్రభాతవార్త

సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం 19వ సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఓపెన్ ఫోరం డ్వామా నుంచి సుధాకరరెడ్డి అడిషనల్ పిడి విజిలియన్స్ పర్వేజ్ యస్ ఆర్ పి వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీలు నిర్వహించిన పనుల వివరాలను డిఆర్పీల ద్వారా గ్రామాలలో నిర్వహించిన తనిఖీలను ఓపెన్ ఫోరం ద్వారా ఉపాధి హామీలు అవకతవకలను వివరించారు మండల వ్యాప్తంగా 14 కోట్ల 50 లక్షలు 86 వేల రూపాయలకు జరిగిన పనులకు గాను రూ 92000 రికవరీ పెనాల్టీ కింద 71500 విధించినట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీలు అనిమేటర్లు ఆశా వర్కర్లకు ఉపాధి హామీ పనులు కల్పించినట్లు సామాజిక తనిఖీ బృందం అధికారుల ముందు వెల్లడించారు జీతాలు తీసుకుంటూ ఉపాధి హామీలు పనులు కల్పించడం పై ఉపాధి హామీ అధికారులను ఉన్నతాధికారులు మందలించారు.

ఒత్తిడిని అధిగమించి విజయం సాధించాలి

- రూరల్ ఎస్ఐ బాలముని

గుంతకల్లు, మార్చి 13 ప్రభాతవార్త


పరీక్షల అట్టలను పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి విజయం సాధించాలని రూరల్ ఎస్ఐ బాలముని పేర్కొన్నారు. ఈనెల 16 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం మండల పరిధిలోని ములకలపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలముని మాట్లాడుతూ ఎలాంటి ఆందోళన దరిచేరకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని సూచించారు. బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా కసాపురం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఓబులేసు తన సొంత ఖర్చుతో అట్టలు వితరణ చేసినందుకు ఎస్ఐ అతనిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్ నివారణకు రక్షణ కవచం

-లేపాక్షిలో ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభం

లేపాక్షి, మార్చి 13 ప్రభాతవార్త

మహిళల్లోప్రాణాంతకమైన గర్భాశయక్యాన్సర్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్ల నిండి 15 ఏళ్ల లోపు ఉన్న యుక్తవయసు బాలికలకు మాత్రమే ఈ టీకాను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సమక్షంలో వారి అనుమతితోనే ఈ టీకా వేయడం జరుగుతుందన్నారు. ఇది పూర్తిగా సురక్షితమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సీతామహాలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి రూ. 50 వేలు విరాళం

టిడిపి నేత మంగేష్ జన్మదిన వేడుకలు

హిందూపురం మార్చి 13 ప్రభాతవార్త

విరాళం అందిస్తున్న మంగేష్

సాధు చెట్టి సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సి ఎస్ మంగేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు సందర్భంగా మంగేష్ తిరుమలలోదేవదేవుడు శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం సాయంకాలం హిందూపురంలోని స్వగృహంలో జరిగిన వేడుకల్లో కార్యకర్తల మధ్య కేక్‌కట్‌చేశారు. ఈ సందర్భంగా హిందూపురంలో శివాజీ ట్రస్ట్, వానర సేన ఆధ్వర్యంలో నెలకొల్పనున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం స్టోన్ వర్క్ కు గాను రూ. 50 వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ట్రస్ట్ సభ్యులు వానరసేన సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శివాజీ ట్రస్ట్ కార్యదర్శి ప్రాణేష్ దేవకర్, వానరసేన అధ్యక్షులు ప్రణయ్ షిండే, శివాజీ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఈడిగ శ్రీరాములు తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులకు ఇంటి భోజనం శ్రేయస్కరం

-చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కేశవులు

లేపాక్షి, మార్చి 13 ప్రభాతవార్త

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కేశవులు

నేటి ఆధునిక నవ సమాజంలో పిల్లలకు ఇంటి ఆహారమే శ్రేయస్కరమని శ్రీసత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కేశవులు, కార్యదర్శి డాక్టర్ రామ చంద్రరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక వి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం 40వ "సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య" జాతీయ అవగాహన ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం ధనశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిల్లలు బహిరంగ ప్రదేశాల్లో దొరికే రంగులు, రసాయనాలు కలిగిన ఆహారాలు తీసుకోకూడదన్నారు. శీతలపానీయాలను అలవాటు చేసుకోకూడదన్నారు. అమ్మ చేతి వంట ఆరోగ్యానికి ఉత్తమమని పేర్కొన్నారు. అధిక కొవ్వు ఉప్పు, చక్కెర ఉన్న ఆహార పదార్థాలను తినరాదన్నారు. ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు వ్యాయామం చేయాలన్నారు. రోజుకు రెండు గంటలకంటే ఎక్కువగా మొబైల్ ఫోన్ వాడరాదన్నారు. సంపూర్ణ నిద్ర మానసిక శారీరక ఆరోగ్యానికి పెంపొందిస్తుందన్నారు. సీజన్ వారిగా పండ్లను తీసుకోవడం వల్ల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో...తక్కువ ఖర్చుతో పంట సాగు

- ఎంపిడిఓ కమలాబాయి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 13 ప్రభాతవార్త

గోరంట్ల మండల ఎంపిడిఓ కమలాబాయి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వెలుగు సిబ్బంది, విఓఏలు హాజరయ్యారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, రైతులకు దాని ద్వారా కలిగే ప్రయోజనాలు, అలాగే గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ఎలా విస్తరించాలి అనే అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఎంపిడిఓ మాట్లాడుతూ రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని, పంటల దిగుబడులు కూడా మెరుగ్గా ఉంటాయని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చని, దీని ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం సిబ్బంది, సిసిలు, విఒలకు గ్రామాల్లో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, అలాగే రైతులను ఈ విధానంపై ఆసక్తి కలిగించేలా పనిచేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత గురించి వివరించి, గ్రామస్థాయిలో ఈ విధానాన్ని మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన విషయాలపై సిబ్బంది ప్రత్యేకంగా శిక్షణ (ట్రైనింగ్) కూడా ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రైతులకు ఇవ్వాల్సిన మార్గదర్శకాలు మరియు గ్రామ స్థాయిలో ఎలా అమలు చేయాలి అనే అంశాలపై వారికి వివరంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేయడం, గ్రామస్థాయిలో రైతులకు సహాయం అందించడం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గుడిసెల దగ్ధం

డి.హిరేహాళ్ మార్చి 13 ప్రభాతవార్త

అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం

ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకొని దగ్ధమైన సంఘటనలో గుడిసె పూర్తిగకాలి ఒక లేగ దూడ మృత్యువాత పడింది. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు శుక్రవారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామానికి చెందిన కురుబ తిమ్మప్ప పొలంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి సమీపంలో అంబాపురం, గొడిసెలపల్లి మధ్యనున్న తోటలో పొలం పనుల సమయంలో రైతు ఎండకు, వానకు తలదాచుకునేందుకు ఏర్పాటుచేసుకున్న గుడిసెలకు అకస్మాత్తుగా మంటలు తెలరేగినట్లు సమీప పొలాల రైతులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో అక్కడ ఉన్న గుడిసె పూర్తిగా దగ్ధమై ఈ ఘటనలో ఒక లేగదూడ మంటల్లో చిక్కుకుని మృతి చెందిందని ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని గ్రామస్థులు చెప్పారు. అగ్నిప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల రైతులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసి పూర్తిగా ఆర్పివేశారన్నారు. అగ్నిప్రమాదం కు గల కారణాలు ఇంకా తెలియరాలేదని స్థానికులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా రేగటి నాగరాజు

- ఏకగ్రీవంగా ఎన్నిక, సాదాశీదాగా కొనసాగిన ప్రమాణ స్వీకారం

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన పాలకవర్గం దృశ్యం

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లక్ష్మీనరసింహా స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా మండల పరిధిలోని రాయంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేగటి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి తొలుత ధర్మకర్తల మండలి సభ్యులు రేగటినాగరాజు, అమ్మలదిన్నె చంద్రమౌళి, వి.ధనుంజయ ఆచారి, వి.చావలిబాయి, బొల్లినేని పద్మాక్షి, మంగల చిన్న నారాయణప్ప, బోయఎర్రమ్మ, దబ్బరమాధవి, కురుబఇందిరమ్మ, ఎం.రామక్రిష్ణ, బి.రాము లమ్మలతోపాటు ఎక్స్ అఫిషియో సభ్యుడైన అర్చకుడు ఎ.ద్వారాకనాధాచార్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఛైర్మెన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా రేగటి నాగరాజును ఎన్నుకోగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మెన్ రేగటి నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేద్దామని పేర్కొన్నారు. అత్యంత సాదాశీదాగా కొనసాగిన కార్యక్రమం అనంతరం ధర్మకర్తల మండలి ఛైర్మెన్, సభ్యులను ఆలయ కార్యనిర్వహణ అధికారి షాలువాలుకప్పి సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు నూతన ధర్మకర్తల మండలి బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

సామాజిక బృందం... తేల్చారు రూ.2.30 లక్షల అవినీతి..

ధర్మవరం రూరల్ మార్చి 13, ప్రభాతవార్త

డ్వామా పీడ వద్ద తనిఖీ వివరాలను వెల్లడిస్తున్న డిఆర్‌పి

సామాజిక తనిఖీ ప్రజావేదిక హాజరైన ఉపాధి హామీ సిబ్బంది, పలు శాఖ అధికారులు

ధర్మవరం మండల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులు క్షేత్రస్థాయిలో సామాజిక బృందం పర్యటించి అవినీతిని నిగ్గు తేల్చారు. 20 గ్రామ పంచాయతీలలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ. 12. 66 కోట్ల పనులు పూర్తి చేసినట్లుగా సామాజిక తనిఖీ బృందం శుక్రవారం జరిగిన ప్రజా వేదికలో వెల్లడించారు . ఇందులో రూ. 2.30 లక్షల అవినీతి మాత్రమే జరిగినట్లు సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో డిఆర్పీలు తెలిపారు. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిషత్ కార్యాలయంలో 19వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పీడి విజయ్ ప్రసాద్, అబ్జర్మెన్, ఏ వివో నాగేశ్వరరావు, ఎంపీడీవో వెంకటేష్, ఎస్ఆర్పి సిఆర్ఎన్ మూర్తి హాజరయ్యారు. వీరి సమక్షంలో ధర్మవరం మండల వ్యాప్తంగా 1.4. 2024 నుంచి 1.4. 2025 వరకు జరిగిన 1288 పనులకు సంబంధించి రూ.12.66 కోట్లు నిధులు ఖర్చు చేసిన పనులపై 12. 1. 2026 నుంచి 2.3.2026 వరకు గ్రామస్థాయిలో ఉపాధి హామీ పనులను ఎస్ఆర్పి ఆధ్వర్యంలో డిఆర్పిలు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు పనులలో అవినీతి అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించారు. జిల్లా ఉన్నతాధికారులు సమక్షంలో జరిగిన అవినీతి పనుల అక్రమాలను డీఆర్పీలు వివరించారు. రూ. 12.66 కోట్ల పనులకు గాను రూ. 2.30,500 అవినీతి జరిగినట్లు వారు రికార్డు మూలకంగా అధికారులకు వివరించారు. గ్రామీణ ఉపాధి హామీ ఏపీవో, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులను, అవినీతి అక్రమాల సొమ్ము రికవరీ చేయాలని డ్వామా పీడి ఆదేశించారు. లేదంటే చట్టరిత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. దర్శనముల గ్రామానికి చెందిన రైతు పండ్ల తోట సాగు పై బిల్లులు అందించడం లేదని పిడి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు బిల్లులు చెల్లించాలని ఏపీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు అనిల్ కుమార్ రెడ్డి, సుధాకర్, సాంకేతిక సహాయకులు లక్ష్మీనారాయణ, భారతి, చంద్రకళ, పుణ్యవతి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో ఘనంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించాలన్న లక్ష్యంతో దివంగత విద్యావేత్త వికె సుధీర్‌రెడ్డి స్థాపించిన గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల నేటికి పాతిక సంవత్సరాలు పూర్తి చేసుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించుకోవడం హర్షనీయమని కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి పేర్కొన్నారు. పట్టణ శివారు ప్రాంతంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు ప్రవీణ్ తన బృందంతో నిర్వహించిన సంగీత ప్రదర్శన అందరిని మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏఒ ఇంతియాజ్‌భాషా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇనాయతుల్లా, కళాశాల పిఆర్ఓ నాసిర్, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేజీబీవీ గురుకుల పాఠశాలను తనిఖీ

రొళ్ల మార్చి 13(ప్రభాతవార్త)


గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ తో చర్చిస్తున్న తాహసిల్దార్

మండల పరిధిలోని ఆవినకుంట వద్ద గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, దొమ్మరహట్టి రూపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెవెన్యూ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ యొక్క నిల్వ, అవసరాలు, వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, హాస్టల్‌మెనూ ప్రకారం భోజన సదుపాయం కల్పించాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ..పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మున్వర్ జాన్, ప్రిన్సిపల్ మైలారప్ప, విఆర్ఓ ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

03ATP13_03ATP13.qxd 13-03-2026 PM 11:05 Page 1

జర్నలిస్టులు, కుటుంబీకులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ - జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైమ్ మార్చి 13, ప్రభాతవార్త
జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. ఈనెల 14 వ తేదీ శనివారం ఉదయం 09:00 గంటలకు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడును అని తెలిపారు. హైదరాబాద్లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిచే క్యాన్సర్ నిర్ధారణ, ఇతర ఆరోగ్య సమస్యల పై ఉచిత పరీక్షలు చేయించుకోవచ్చునారు. జర్నలిస్టు మిత్రులు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ జగదీష్

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వడ్డే వెంకట్, పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసి ంహమూర్తి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ.. మొల్ల జీవితం నేటి తరం మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సహజ కవయిత్రిగా ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం తన భక్తి, ప్రతిభతో రామాయణాన్ని తేటతెలుగులో అందించిన మహనీయురాలు మొల్లమాంబ అందరికీ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దైవభక్తితో వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతము నుండి సరళంగా అందరికి అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి కేవలం 5 రోజులోనే అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ అని అన్నారు. మొల్ల మాంబ అద్భుతమైన సాహిత్యం వెలకట్టలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీలకు డిఆర్ఓ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, తదితరులు జ్ఞాపకాలను అందించి అభినందించారు. కుమ్మరి శాలివా హన సంఘం నాయ కులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అరె కటిక వెల్ఫేర్ హరిక్రిష్ణరావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, రంగమ్మ, మస్తాన్, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, బీసీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం ఉద్యోగులు, కుమ్మర శాలివాహన ఉద్యోగ సంఘం నాయకులు ఓబులపతి, కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ పోతులయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ కెవి.రమణ, కుమ్మర మహిళా నాయకురాలు రామంజినమ్మ, కుమ్మర సంఘం యువ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

లక్ష్యానికి అనుగుణంగా ముందుకెళ్తూ అభివృద్ధిని సాదిద్దాం
- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీడీఓ తేజోష్ణ

పామిడి, మార్చి 13 ప్రభాతవార్త
అధికారులు ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో లక్ష్యానికి అనుగుణంగా ముందుకెళ్ధాం.. అభివృద్ధిని సాదిద్దాం అని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీ డీఓ తేజోష్ణ పేర్కొన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ తేజోష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సాదారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వ హించారు.
మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించట మే మనందరి బాద్యత కావాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల్లో జరిగిన జరుగబోవు అభివృద్ధి కార్యాక్రమాలను వివరిస్తూ ప్రజా ప్రతి నిధులు లేవనెత్తిన సమస్యలకు సమాదానం ఇచ్చారు. ఈసమావేశంలో తహశీల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, పశువైద్యాధికారిణి ఉషాకిరణ్, ఏపీఓ ఆదినారాయణమ్మ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు మారుతీ, తిరుపాల్ నాయక్, ఐకేపీ ఏపిఎం నల్లప్ప, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ తేజోష్ణ.

హాజరైన అధికారులు. ప్రజాప్రతినిధులు.

చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుంది
- శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి
- సరస్వతీ పూజలో 'పది' విద్యార్థులకు హాల్‌టికెట్ల పంపిణీ

పామిడి, మార్చి 13 ప్రభాతవార్త
చదువు భవిష్యత్తుకు మార్గాన్ని చూపిస్తుందని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి పేర్కొ న్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం సరస్వతీ పూజలను నిర్వహించి జరుగబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలంటూ 'పది' విద్యార్థులకు హాల్‌టికెట్లను అందజేశారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకున్నప్పుడే విజయాన్ని సొంతం చేసుకుంటారని అందువల్ల మీరంతా విద్యతో పాటు సమాజాన్ని చదవాలని సూచించారు. చదువే అన్నింటికీ మూలం అని చదువు లేకపోతే బ్రతుకులన్నీ సున్నాగానే మిగిలిపోతాయంటూ మీరంతా క్రమశిక్షణ, ఏకాగ్రతతను అలవర్చుకుని పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనందించిన గురువులకు మంచి గుర్తింపును తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ పూజలో విద్యార్థినీ విద్యార్థులతో సీఈఓ సంతోష్‌రెడ్డి

ఆర్టీసీ బస్టాండులో టైగర్ జాగిలంతో తనిఖీలు

అనంతపురం క్రైమ్ మార్చి 13, ప్రభాతవార్త
అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పోలీసులు డాగ్ స్క్వాడ్ తో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్టాండులో డాగ్ స్క్వాడ్ ద్వారా స్థానిక త్రీటౌన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఉదయం నుండి సాయంత్రం దాకా తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా తనిఖీలు కొనసాగాయి. నార్కోటిక్స్ పసిగట్టడంలో ప్రత్యేక తర్ఫీదు పొందిన టైగర్ జాగిలం ద్వారా విస్తృత తనిఖీలు చేపట్టారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, మహిళలను విచారించారు. అయితే వారిపై ఎలాంటి అనుమానాలు లేకపోవడంతో వదిలిపెట్టారు. వారి సాధారణ ప్రయాణీకుల బ్యాగులు, ఇతర లగేజీలను టైగర్ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు.

జాగిలాలతో బస్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సుద్దుల సుధకు పిహెచ్డీ డాక్టరేట్ ప్రదానం

అనంతపురం కల్చరల్, మార్చి 13 ప్రభాతవార్త
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రామీణాభివృద్ధి విభాగంలో పరిశోధనలు చేసినందుకు గాను సుద్దుల సుధకు పిహెచ్డీ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈమె గ్రామీణాభివృద్ధి, సామాజిక కృషి విభాగం అధ్యక్షులు, పాఠ్య ప్రణాళికా సంఘం అధ్యక్షులు ఆచార్య ఎం.మునినారాయణప్ప పర్యవేక్షణలో అనంతపురం జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగుల భాగస్వామ్యం అనే అంశంపై పరిశోధనలు చేశారు.
ఇదే విషయం గురించి పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, జర్నల్స్ లో పరిశోధనా వ్యాసాలు వెలువరించారు. ఆమె పరిశోధనలకు గాను శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం గ్రామీణాభివృద్ధి విభాగంలో పీహెచ్‌డి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమెను విభాగం ఆచార్యులు, అధ్యా పకులు, పరిశోధకులు అభినం దించారు.

పిహెచ్‌డి పట్టా పొందిన సుద్దుల సుధ

అశ్వవాహనంపై దర్శనమిచ్చిన లక్ష్మీవేంకటరమణస్వామి

యల్లనూరు, మార్చి 13 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన లక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవేంకటరమణస్వామి అశ్వవాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు విజయస్వామి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకట రమణస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు అశ్వవాహనంపై మెయిన్‌బజార్, కోటవీధిలో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఎస్.వి.డిగ్రీ, పీ.జీ కళాశాల విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థలో ఉద్యోగావకాశం

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
ప్రముఖ ఆర్‌యల్ ఫైన్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు సంస్థ వారు నిర్వహించిన క్యాంపస్ నియామక ప్రక్రియలో ఎస్.వీ డిగ్రీ, పీ.జీ కాలేజీకి చెం దిన ముగ్గురు విద్యార్థులు ట్రెనీ జూనియర్ ఆఫీసర్ హోదాలో రూ. 2.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక కావడం కళాశాలకే గర్వకారణమని కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి ఎంపికైన విద్యార్థులు కె.హరికృష్ణ, టి.నరసింహ, వి.ఉదయ్‌లను అభి నందిస్తూ, కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, శిక్షణ వల్ల విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఎ.వి.ప్రసాద్, ఏవో.ఎ.శ్రీనాథ్, ప్లేస్ మెంట్ అధికారి యస్.సాయిరాం, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యర్థులను అభినందిస్తున్న దృశ్యం

వృత్తి విద్యపై శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
బుక్కరాయ సముద్రం(మం) కొర్రపాడు(వి) వద్దగల సమగ్ర శిక్ష రీజనల్ ట్రెనింగ్ సెంటర్‌లో జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యు లకు వృత్తి విద్యపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టి.శైలజ, ఏపీసీ, సమగ్ర శిక్ష మాట్లాడుతూ..వృత్తి విద్యతో అనేక ఉపాధి అవకాశాలు పొందవచ్చుని, విద్యార్థి దశ ను ంచే వివిధ అంశాల వారీగా నైపుణ్యం సాధించాలన్న లక్ష్యంతో పాఠశాల స్థాయిలో వృత్తి విద్య తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపవిద్యాశాఖాధికారి బి.శ్రీనివాస రావు, జి.సి.డి.ఒ కె.కవిత, వేణుగోపాల్, ఎ.యం.ఒ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల అనంతరం ప్రధానోపాధ్యాయులు

పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల


అన్నదాత సుఖీభవ చెక్ ను విడుదల చేస్తున్న నాయకులు

బుక్కరాయసముద్రం మార్చి 13 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శింగనమల నియోజకవర్గం స్థాయి లో జరిగిన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులను విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా రాష్ట్ర రోడ్ ట్రాన్స్పోర్ట్ కడప రీజియన్ అధ్యక్షులు,జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు,జిల్లా బీజేపీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,సొసైటీ అధ్యక్షులు కేశన్న,మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాయల్ మురళి ,గౌస్ మొద్దీన్,ఇతర ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులు కెవికె శాస్త్రవేత్తలు మల్లీశ్వరి వారి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి సంబందించిన 31 కోట్ల 52 లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగింది.రైతు ఖాతాలకు కూ,6000 జమ చేయడం జరుగు తుంది.మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి తెలిపారు.

సబ్ రిజిస్టర్‌గా కవిరాజు బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 13 ప్రభాతవార్త
అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్‌గా కవిరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని రోజులుగా ఆ పోస్టు ఖాళీగా ఉండడంతో అక్కడ సీనియర్ అసిస్టెంట్లకు ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇటీవల విడుదల అయిన గ్రూప్ -2 ఫలితాల్లో కనేకల్ మండలం అనకనహళ్లి ప్రైమరీ స్కూల్లో ఎస్జిటి టీచర్‌గా పని చేస్తున్న కవిరాజు సబ్ రిజిస్టర్‌గా ఎంపిక కావడంతో అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్‌గా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా గురువారం టీచర్‌గా రిలీవ్ అయ్యి అనంత పురం అర్బన్ సబ్ రిజిస్టర్ (జాయింట్-1)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కవిరాజు

ముస్లింలకు రంజాన్‌తోఫా పంపిణీ

రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న తహశీల్దారు శేషారెడ్డి

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త
రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని 28వ చౌకధాన్యపు డీలర్ సత్యనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు రంజాన్‌తోఫా తహశీల్దారు శేషారెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు శేషారెడ్డి మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ పండుగను కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని ముస్లింలకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ తాతయ్య, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు

యల్లనూరు, మార్చి 13 ప్రభాతవార్త
యల్లనూరు మండలం చింతకాయమంద గ్రామం ఎస్‌సి కాలనీలో సీసీ రోడ్డు విషయంలో టి.జయమ్మ, ఇదే కాలనీకి చెందిన ఎస్.అచ్చమ్మలు ఒకరికొకరు దాడి చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్యాలు, సూరి, అచ్చమ్మ, సూరమ్మలపై అచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్, జయమ్మ, వరలక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

పార్టీ బలోపేతానికి ప్రతికార్యకర్త సైనికుడులా పనిచేయాలి
నియోజకవర్గం వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజి

బుక్కరాయసముద్రం మార్చి 13 ప్రభాతవార్త
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడులా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి,శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి కృషిచేయాలని నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు (అంజి) పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపుమేరకు ఈ నెల 30న బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఏ.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్‌బాబు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు,రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు సురేంద్ర హాజరుకానున్నారు. ఎస్సీ, ఎస్టీల ఐక్యత పార్టీ బలోపేతం వంటి విషయాలపై చర్చించనున్నారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పై దాడులు జరుగుతున్నాయి ఈ దాడులను వైసీపీ పార్టీ ఎప్పటికప్పుడు ఖండిస్తూ బాదితులకు అండగా నిలుస్తోంది.ఈ సమావేశానికి జిల్లా ఎస్సీ ఎస్టీ నాయకులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాల ని కోరారు.ఈ కార్యక్రమంలో అంజితోపాటు, పియోజకవర్గం మహిళా అధ్యక్షులు సర్పంచు పార్వతి, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి సాకే రామాంజినే యులు, మండల ఎస్సీ సెల్ కార్యదర్శిలు నార్పల మండల అధ్యక్షులు ప్రభుదాస్, గార్లదిన్నె మండల అధ్యక్షలు నారాయణ స్వామి,పుట్లూరు సూర్యనారాయణ, బుక్కరా యసముద్రం మారుతి,తదితిరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు

పెనుకొండ గోనిపేట దర్గా ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ
- ముతవల్లిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్హాజ్ కె.యం.షకీల్ సఫీ

అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం నగరంలోని అశోక్ నగర్‌లో మస్జిద్ ఏ రహీమ్ ఖాద్రిలో శుక్రవారం ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. పెనుకొండ పట్టణ సమీపంలోని గోనిపేట రోడ్డు పక్కన వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం హజరత్ షేక్ సయ్యద్ షా మహమ్మద్ ఖ్రముద్దీన్ అలీ దర్గా షరీఫ్‌లో రాబోయే ఉరుసు మహోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ షకీల్ షఫీ ఆవిష్కరించారు. ఈ ఏడాది ఉరుసు మహోత్సవాల్లో అత్యంత కీలకమైన "గంధం" మహోత్సవం ఈ నెల 27న శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా, సర్వమత సామరస్యానికి ప్రతీకగా జరిగే ఈ ఉరుసు వేడుకలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జాఫర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాదా గాంధీ, అడ్వకేట్ అంగడి ఇసాక్, జె.యం భాష, సమీవుల్లా, పూల బాషా, ఐఎంఎం మహబూబ్ బాషా, హ్యూమన్ రైట్స్ జాకీర్, సర్మశ్ వలి కట్టుబడి బాబాజీ, డాన్ సాదిక్ రియాజ్, షౌఖత్, షామీర్ దర్గా కమిటీ ప్రతినిధులు, మస్జిద్ ముతవల్లిలు, ముస్లిం మైనారిటీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉరుసు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి ! సిఐ శ్రీహర్ష

రాప్తాడు, మార్చి 13 ప్రభాతవార్త
యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ శ్రీహర్ష అన్నారు. మండల పరిధిలోని మైనార్టీ కాలనీలో సీఐ శ్రీ హర్ష యువతతో కలిసి ప్రతిజ్ఞ చేయించి మాదకద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల మత్తుకు ఏ ఒక్కరూ బలి కాకూడదని, దీనివల్ల ఎన్నో అనార్థాలు జరుగుతున్నాయని అన్నారు. దీని బారిన పడిన యువత తమ నిండైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలు వినియోగించినా, అమ్ముతున్నా సమాచారం ఇవ్వాలని తెలిపారు. కాలనీలో అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు, మాదకద్రవ్యాల వ్యాప్తి అరికట్టడంలో ప్రజల సహకారం చాలా అవసరమని ఆయన తెలిపారు. యువతతో మాదిగ ద్రవ్యాలకు నో చెప్పుదాం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

యువతకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జనసేన ఉద్యమి సభ్యత్వం వేగవంతం చేయండి
పార్లమెంట్ ఇన్‌చార్జి హరిప్రసాద్,మురళీకృష్ణ

బుక్కరాయసముద్రం మార్చి 13 ప్రభాతవార్త
జనసేనపార్టీ ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,నియోజకవర్గం ఇన్‌చార్జి సాకే మురళీకృష్ణ పిలుపునిచ్చారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వీరభద్రస్వామి దేవాలయంలో సభ్యత్వం నమోదుకార్యక్రమం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్ల డుతూ జనసేన పార్టీస్థాపన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకి న్యాయంచెయ్యటం సమాజంలో నిజమైన మార్పు తీసుకరావటమే అన్నారు.సాధారణ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవడం వారి సమస్యల పరిష్కారం కొరకు పార్టీ పనిచేస్తుం దన్నారు.రాజకీయాలు ప్రజాసేవకి వేదికగా ఉండాలని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయుకుడి బాధ్యత అన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లటం ఉద్యమి సభ్యలు పాత్ర ఎంతో ముఖ్యం అని ఆయన అన్నారు.గ్రామ స్థాయి నుండి నియోజకవర్గం స్థాయి వరకు పార్టీ బలో పేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఉపాధ్యాక్షులు ఈశ్వరయ్య,సీనియర్ నాయకులు లక్ష్మీపతి,జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర,సంజీవరాయుడు, సహాయ కార్యదర్శులు పురుషోత్తంరెడ్డి,కృష్ణకుమారి, మండల కన్వీనర్ ఎర్రిస్వామి, ఓబిలేసు,రామక్రిష్ణ, రాఘవేంద్ర తదితిరులు పాల్గొన్నారు.

పసుపులేటి హరిప్రసాద్‌కు పుష్పగుచ్ఛంను అందజేస్తున్న నియోజకవర్గం ఇన్‌చార్జి మురళీకృష్ణ

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ

శింగనమల, మార్చి 13 ప్రభాతవార్త
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి సంవత్సరం రైతుల ఖాతాల్లోకి 20 వేలు జమా చేస్తున్నారని సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అన్నదాత సుఖీభవ పథకం కింద 3వ విడత నిధులు విడుదల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు భరోసా కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సింగనమల ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్యనారాయణ, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, సింగనమల సహకార సంఘం బ్యాంక్ సిఇఓ నారాయణస్వామి, ఎంపిఈఓ ఉమా, రైతులు, సి.వెంకటేష్, నాగముని, చెన్నయ్య, పుల్లయ్య, రాము, అక్కులప్ప, జయరామిరెడ్డి, బొజ్జప్ప, మాసుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ

థింక్ గ్యాస్ భరోసా..
- ఉమ్మడి అనంత జిల్లాలో సిఎన్జి.. పిఎన్జి గ్యాస్ నిరంతర సరఫరా

అనంతపురం కల్చరల్, మార్చి 13 ప్రభాతవార్త
అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలలో ఒకటైన థింక్ గ్యాస్ తన వినియోగదారులకు స్పష్టమైన భరోసా ఇస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ ఆఫీసర్ వినోద్ కుమార్ బాలకృష్ణన్ తెలిపారు. ఈ ఉమ్మడి జిల్లాల్లో కంప్రెసెడ్ నేచురల్ గ్యాస్ సిఎన్జి, పైపులు నాచురల్ గ్యాస్ పిఎన్జి సరఫరా స్థిరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. 1955 ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద ఉన్న నిబంధనలో అమలు చేసి న్యాచురల్ గ్యాస్ సప్లై రెగ్యులైజేషన్ ఆర్డర్ 2026ను జారీ చేయాలని భారత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సహజవాయువు అందుబాటును రక్షించేందుకు ముందస్తు చర్యగా ప్రతిబింబిస్తుంది అన్నారు. అనంతపురంలో పిఎన్జి రిటైల్ సేలింగ్ ధర ప్రస్తుతం ఎస్‌సిఎంకు రూ.47 కాగా సిఎన్జి ధర ఒక ఎస్‌సిఎంకురూ. 88గా ఉందని, సత్యసాయి జిల్లాలో సిఎన్జి యొక్క రిటైల్ సేలింగ్ ప్రైస్ ఒక ఎస్‌సిఎంకు రూ.88గా ఉందన్నారు.

రంజాన్‌వేళ మస్జీద్‌ల శుద్ధి, నిర్వహణకు పయ్యావుల సోదరుల విరాళం

- పట్టణంలోని 8 మజీద్‌లకు రూ.1.20 లక్షలు అందజేత

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసంలో మస్జీదుల శుద్ధి, నిర్వహణకుగాను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ఉరవకొండ పట్టణంలోని 8 మస్జీదులకు 15వేల రూపాయలు చొప్పున 1.20 లక్షల రూపాయలను ఆయా మస్జీదుల పెద్దలకు విరాళం ఇచ్చారు. సదరు నగదును స్థానిక తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ నాయకులు శుక్రవారం అందజేశారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో మస్జీదుల శుద్ధి, నిర్వహణకై పయ్యావుల సోదరులు విరాళం అందించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయా మస్జీదులలో పయ్యావుల సోదరులు, కుటుంబ సభ్యుల పేరుతో ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి.

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం అలుపెరుగని పర్యటనలు

తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యం - మడకశిరలో మండుటెండలో ఎమ్మెల్యే బైకుపై సుడిగాలి పర్యటనలు

ప్రజలతో మమేకమయి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపిస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు నియోజకవర్గవ్యా ప్తంగా అలుపెరుగని పర్యటనలు బైకుపై చేస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే నియోజకవర్గ పర్యటనలు నిర్వహిస్తున్నారు. వరుసగా 3వరోజు ఎమ్మెల్యే పర్యటన గుడిబండ మండలంలో కొనసాగింది. గుడిబండ మండలంలోని హిరెతుర్పి, హెరెతుర్పి గొల్లహట్టి, కరికేరా, బంజూలబండ, బంబూలబండ ఎస్సీ కాలనీ, బూదిపల్లి తండా, కల్లురోప్పం, కేకతి, మైనిగానిపల్లి, రాళ్లపల్లి, రాళ్లపల్లి ఎస్సీ కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి ప్రాంతాల్లో నీటి సరఫరా పరిస్థితులపై ఆరా తీశారు. నీటి సరఫరా విషయంలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే వాటిపై తక్షణమే స్పందించారు. సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించారు. నీటి సమస్యలేని మడకశిర నియోజకవర్గాన్ని నిర్మించడమే తన ధ్యేయమని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం తాను చేస్తున్న ప్రయత్నాలు, ఇప్పటి వరకు చేపట్టిన పలు కార్యక్రమాలు, వాటి ఫలితాలను తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా మడకశిర క్యాంపు కార్యాల యం, తన ఫోన్ నంబర్ 24గంటలూ అందుబాటులోనే ఉంటాయని సమస్యను తక్షణమే తెలియజేయాలని సూచించారు. అధికారులు సైతం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కోవాలని, వాటిని పరిష్కరించాలని, ఏవైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. బైకుపై ఒక సామాన్య వ్యక్తిలా వచ్చి, తమ మధ్య కూర్చుని సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో సమస్య లను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు.

రైతులకు ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ

నేడే రైతు ఖాతాల్లో జమ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

శెట్టూరు, మార్చి 13 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని ఇచ్చిన మాట తప్పకుండా అటు పియం కిసాన్ ఇటు అన్నదాత సుఖీభవ22వవిడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా మార్చి13తేదీన శుక్రవారం అస్సాంలోని గౌతిహాలో జరిగే కార్యక్రమంలో ఈ నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విడుదల చేశారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని బసంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ నిధుల చెక్ ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విడుదల చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ.. ..అన్నదాత లకు ఆర్థిక భరోసా కల్పించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రతీ పథకాన్ని అర్హులైన వారందరికీ నేటికి అందజేస్తోందన్నారు. రాష్ట్రంఆర్థిక సంక్షోభంలో ఉన్న ఇచ్చిన మాట తప్పకూడదనే ఉద్దేశ్యంతో కూటమిప్రభుత్వం ముందుకె ళ్తుంద న్నారు.అలాగే ప్రతీ రైతుకు బ్యాంకు ఖాతాలో 6000/రూపాయ లను జమచే స్తోందన్నారు. రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన రైతుల ందరికీ తమ ఖాతాల్లో జమచేస్తోం దని తెలిపారు. ఈకా ర్యక్రమంలో ఆర్డీఓ వసంత బాబు, తహసీల్దార్ ఈశ్వ రమ్మ, ఏఓ. వాసుకీ రాణి, మండల అధికా రులు,టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు, రైతులు తది తరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కరికేరా కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

వంటగదిను పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచన

విద్యార్థినులకు అదనపు స్నానపు గదుల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలకు ఆదేశాలు

మడకశిర టౌన్ మార్చి 13 ప్రభాతవార్త

మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆకస్మిక పర్యటనలతో అధికారులు ఉలిక్కిపడుతున్నారు. ఎప్పుడు, ఏ సమయంలో ఏ ప్రాంతానికి వస్తారో తెలియక అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా గుడిబండ మండలంలో తాగునీటి సమస్యలను తెలుసుకునేందుకు బైకు పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆకస్మికంగా కరికేరా కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారిని దగ్గర కూర్చోబెట్టుకుని పాఠశాలలో పరిస్థితులపై ఆరా తీశారు. హాస్టల్ లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం, వసతులు, విద్యాబోధన, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలన్నింటిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా హాస్టల్ వంటశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ :విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకునేందుకు క్షణం కూడా ఆలోచించను అని హెచ్చరించారు. 220మంది విద్యార్థినులకు సరిపడా స్నానపు గదులు లేవు అనే సమస్య ఎమ్మెల్యే దృష్టికి రావ డంతో దీనిపై ఎమ్మెల్యే స్పం దించారు. తక్షణమే విద్యార్థి నులకు సరిపడా స్నానపు గదు లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికా రులకు తక్షణ ఆదేశా లు జారీ చేశారు. విద్యార్థినులకు ఏ సమ స్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా తెలి యజేయాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు.

కేజిబివి బాలికల వద్ద కూర్చుని వారి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాజు

రైతుల అభ్యున్నతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయం

- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సాయం విడుదల కార్యక్రమంలో వక్తలు - 47,680 మందికి రైతులకు రూ.28.32 కోట్ల సాయం చెక్కు ఆవిష్కరణ - హాజరైన ప్రత్యేక అధికారి, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త

రైతుల అభ్యున్నతే రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని వక్తలు అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 3వ విడత రైతులకు సాయం విడుదల కార్యక్రమం శుక్రవారం మధ్యాన్నం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో జరుగగా కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎన్.విజయభాస్కర్ అధ్యక్షత వహించగా నియోజకవర్గ ప్రత్యేకాధికారి, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద తదితరులు హాజరై స్థానిక అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 47,680 మంది రైతులకు సంబంధించిన సాయం 28.32 కోట్ల మెగా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి టి.పద్మావతి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద లబ్ధిపొందని రైతులు తమ బ్యాంకు ఖాతాలను సవరించుకోవాలని సూచించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ హార్టికల్చర్ హబ్, 90శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలు, కోకో సిటీ, ఉద్యాన రైతులకు ఉజ్వల భవిత, పొలం పిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, అయిల్ ఫారంతో అధిక ఆదాయం, నల్లబర్లి పొగాకు రైతులకు చేయూత, ఉల్లి మామిడి, కోకో రైతులకు అండ, ధాన్యం కొనగోలు, పంటల సాగులో డిజిటల్ సేవలు, విద్యుత్ రాయితీ తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాదినేని లక్ష్మినారాయణ, టీడీపీ నాయకులు వి.సుంకరత్నమ్మ, సి.నాగేశ్వరరావు, కె.జె. కుళ్లాయప్ప, యేళ్ల తిమ్మప్ప, మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేష్, పి.నిరంజన్‌గౌడ్, ఎం.వరప్రసాద్, కొంకా సిద్దప్ప, బోస్, శ్రీనివాసులు, ఏఈవోలు భరత్‌రాజ్, వెంకట నారాయ ణ, శిరీష్‌కుమార్, రామన్న, ప్రియాంక, ఆత్మ, ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మెగా చెక్‌ను ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి టి.పద్మావతి

సీసీ రోడ్డును ప్రారంభించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

నల్లచెరువు, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త)

నల్లచెరువు మండలం దేవిరెడ్డిపల్లి గ్రామంలో సుమారు 13లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన కదిరి శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ , ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు లో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

నల్లచెరువు, మార్చి 13, (ప్రభాతవార్త)

నల్లచెరువు మండలం ఉప్పరాళ్ళపల్లి లో జామియా మసీద్ లో సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు లో పాల్గొని ముస్లిం సోదరులతో కలసి సామూహిక ప్రార్ధనలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ , ఇతర మండల నాయకులు,ముస్లిం మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముస్లిం సోదరులతో కలసి సామూహిక ప్రార్ధనలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

పీవీకేకే ఘనంగా ఆవిష్కార్-2కే26 6వ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం

అనంతపురం, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మెకాని కల్ ఇంజినీరింగ్ విభాగం, మీసా (మెకానికల్ ఇంజినీరింగ్ స్టూడెం ట్స్ అసోసియేషన్) ఆధ్వ ర్యంలో ఆవిష్కార్-2కే26 పేరుతో 6వ జాతీయ స్థాయి సాంకేతిక సిం పోజియం గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గార్లది న్నెలోని ఎస్ఆర్ఎఫ్ఎమ్‌టిటిఐ (సదర్న్ రీజి యన్ ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్స్టిట్యూట్) డైరెక్టర్ డా.పి. పి.రావు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.ఆర్.హఫీజ్ బాషా పాల్గొన్నా రు. వారు విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లా డుతూ.. సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, పరిశోధనల ద్వారా యువత తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచిం చారు. ఇటువంటి సాంకేతిక సదస్సు లు విద్యార్థులలో సృజనాత్మకతను మరియు పరిశోధనాత్మక దృక్ప థాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ బాబు, కళాశాల ఛైర్మన్ డా. పల్లె వెంకట కృ ష్ణ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక విద్యా ర్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపు ణ్యాలను కూడా అభివృద్ధి చేసుకో వాలని సూచి ంచారు. స్పెష ల్ ఆఫీసర్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసులురెడ్డి, మేనేజ్మెంట్ ప్రతినిధి కె.శ్రీకాంత్ రెడ్డి కార్యక్ర మానికి మార్గదర్శకత్వం వహించి విద్యార్థులను అభినం దించారు. కన్వీనర్‌గా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.ఎల్.బాల సుబ్రమణ్యం, కోఆర్డినేటర్‌గా ఎన్.కార్తికేయన్ వ్యవహరించారు. మెకా నికల్ విభాగ అధ్యాపకుల సహకారంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సింపోజి యంలో పేపర్ ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రెజెం టేషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు నిర్వహించగా, వివిధ కళాశాలల విద్యార్థులు తమ సాంకేతిక ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రదర్శిం చారు. ఉత్తమ ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బహు మతులు మరియు ప్రశం సాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు , అతిథులు పాల్గొని సదస్సు ను విజయవంతం చేశారు. ఆవిషా ్కర్-2కే26 ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానం పట్ల ఆసక్తి మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

సింపోజియంలోని దృశ్యాలు

రామాయణాన్ని సరళమైన తెలుగులో రచించిన ఘనత కవయిత్రిదే

అనంతపురం క్రైమ్ మార్చి 13, ప్రభాతవార్త

రామాయణాన్ని సరళమైన తెలుగులో రచించిన ఘనత కవయిత్రిదే అని పలువురు పోలీసు అధికారులు ఆమె సేవలను కొనియాడారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను జరిపారు. ఏఆర్ డిఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఏఆర్ డిఎస్పీ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన మొల్ల తన అద్భుత ప్రతిభతో ఖీమొల్ల రామాయణాన్నిఖీ అత్యంత సరళమైన తెలుగులో రచించి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , లక్ష్మినారాయణ, బి సూపరింటెండెంట్ ప్రసాద్ , పలువురు పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ, పోలీసు సిబ్బంది హోంగార్డులు పాల్గొని అక్షర తపస్విని మొల్ల పుష్పాంజలి ఘటించారు

కవయిత్రి మొల్ల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పోలీసు అధికారులు

రైతు బిడ్డ పాలిస్తున్న రాష్ట్రం ఇది అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి.371 మంది రైతులకు 22 లక్షల26వేల మెగా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే.

అనంతపురం రూరల్,మార్చి 13 ప్రభాతవార్త :

రాష్ట్రాన్ని ఒక రైతుబిడ్డ పరిపాలిస్తున్నారని.. అందుకే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున రైతు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలుజరుగుతున్నాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అన్నదాత సుఖీ భవ మూడవ విడతకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తపోవనంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, అర్బన్ నియోజకవర్గానికి చెందిన రైతులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మూడవ విడత కింద 371 మంది రైతులకు 22 లక్షల 26 వేల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే దగ్గుపాటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే 14 వేలరూపాయలు రెండు విడుతలుగా అందజే సినట్లు తెలిపారు. మూడవ విడత కింద 6వేలు రైతుల అకౌంట్లో జమ అయ్యిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 20వేలు సాయం చేశారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చెప్పిన విధంగా రైతులకు ఎలాంటి సాయంఅందలేదని కేవలం పార్టీలు మాత్రమే చూసుకు ంటూ ఆయన వ్యవసాయాన్ని, రైతాంగాన్ని పూర్తిగా దెబ్బ తీశారని విమర్శలుచేశారు. మొదటినుంచి తెలుగుదేశం పార్టీ రైతు పక్షపాతిగా ఉందన్నారు. ఆరోజు ఎన్టీఆర్.. ఈరోజు చంద్రబాబు ఇద్దరు ముఖ్య మంత్రులు రైతు బిడ్డలేనన్నారు. అందుకే వ్యవసాయం గురించి వారు ఆలోచించినంతగా మరే ముఖ్యమంత్రి ఆలోచి ంచలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం లోకి వచ్చాకనే హంద్రీ నీవా ప్రాజెక్టు మళ్ళీ పట్టాలెక్కిందని ఈరోజు 3500 కోట్ల రూపాయలతో 1800 క్యూసెక్కులుగా ఉన్న హంద్రీనీవా కాలువ సామర్థ్యా న్ని3800 క్యూసెక్కులకు పెంచి ఇటు మడకశిర అటు కుప్పం వరకు నీరు తీసుకెళ్లారన్నారు. 450 చెరువులు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుంద న్నారు. ఆరోజు పట్టిసీమను నిర్మించి 350 టీఎంసీలను కోస్తా ప్రాంతా నికి మళ్ళించి కృష్ణా జలాలను పూర్తిస్థాయిలో రాయలసీమ వాడుకునే విధం గా చేశారన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇరిగేషన్ రంగంలో కనీసం ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శలు చేశారు. డ్రిప్పు స్ప్రింక్లర్లు విషయానికొస్తే అసలు ఏ ఒక్క రైతుకు కూడా అందలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 1,50,000 హెక్టార్లకు డ్రిప్పు స్ప్రింక్లర్లు అందజేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. దాంతోపాటు ట్రాక్టర్ల పైన జీఎస్టీని 18 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించారన్నారు. ఇతర వ్యవసాయ పరికరాలపై జిఎస్టిని పూర్తిగా రద్దు చేశార న్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల పక్షాన ఉన్న ప్రేమ అని దగ్గుపాటి అన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్చబోతున్నారన్నారు. గత 15ఏళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలతో జిల్లా పేరు దేశంలో ఏ పండ్ల మార్కెట్లో చూసినా వినిపించే విధ ంగా చేశారన్నారు.నియోజకవర్గంలో తక్కువ మంది రైతులు ఉన్నప్పటికీ వారికి ఎప్పటికీ నా సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని.. వారికి ఏ అవసరం ఉన్న తనని సంప్రదించవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్, ఏ ఈ ఓ లు మురళీకృష్ణ, భాగ్యశ్రీ, రైతులు, రైతు సంఘం నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం.

అన్నదాతలకు అండగా ఉంటాం..!! - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, మార్చి 13 ప్రభాతవార్త

అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లెనిపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 3వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిని లీనా వసుంధర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కేవలం 90 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్త రణ పనులు పూర్తి చేసి 3800 క్యూసెక్కుల నీళ్లు అందించిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గుంతకల్లు మండల పరిధిలోని 10 574 మంది రైతులకు 6.11 కోట్లు, గుత్తి మండలంలోని 9391 రైతులకు గాను 5.62 కోట్లు, పామిడి మండలంలోని 755 మంది రైతులకు గాను 4.58 కోట్లు తమ ఖాతాల్లో జమ కావడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసిన సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, సర్పంచు శ్రీరాములు, మార్కెట్ యాడ్ ఛైర్‌పర్సన్ సుగాలి లక్ష్మీదేవి, జెడ్‌పిటిసి కదిరప్ప, సింగిల్ విండో చైర్మన్ తలారి మస్తానప్ప, ఏఈవో శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి కోట ఉత్సవాల నిర్వహణకు సమాయత్తం

- జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో పర్యవేక్షణ

గుత్తి, మార్చి 13 ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక దినోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ కోసం ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయల మేర నిధులను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పర్యవేక్షణలో జిల్లా స్థాయిలో అన్ని విభాగాల అధికారులు సమన్వ యంతో ఉత్సవాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. 14న శనివారం, 15న ఆదివారం ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావచ్చాయి. ఉత్సవాలకు హాజరయ్యే వారి సౌకర్యం పలు కమిటీలను ఏర్పాటు చేశారు. హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. ప్రాంగణంలో వివిధ రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా వైద్య శిబిరాలు, టాయి లెట్ల వసతి, ఫుడ్ స్టాల్స్ చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబించే రీతిన స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో పట్టణంలో సందడి నెలకొంది.

గుత్తి కోట ఉత్సవాల లోగో

ఉత్సవాల నిర్వహణకు ఏర్పాటు చేసిన దృశ్యం

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, మార్చి 13 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దవడుగూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన "అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 3వ విడత చెక్కును ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందన్న ఆలోచనతో ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే మెగా చెక్కును అందజేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఒక్కో రైతు ఖాతాకు కూటమి ప్రభుత్వం 6 వేలు జమ చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసిన సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డి, కొండూరు కేశవరెడ్డి, అవులంపల్లి కేశవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆర్య కటిక ఛైర్మన్ హరికృష్ణరావు, నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ రాజారెడ్డి, హరినాథ్‌రెడ్డి, గంగరాజుయాదవ్, మాజీ జెడ్‌పిటిసి చిరంజీవి, గుత్తి అనంతపురం ప్రసాద్‌యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



. చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి